# షాక్

త్రాంటి శంకరరావు




"సార్... నా ఎల్టీసీ అప్లికేషనూ..."

"అప్రూవ్ చెయ్యటం లేదండి. అసలు మన కంపెనీ పొజిషనేమిటో తెలుసా మీకు? నెక్స్ట్ మంత్ సేలరీస్ ఇవ్వడానిక్కూడా డబ్బుల్లేవు. ఇలాంటి పరిస్థితుల్లో ఎల్టీసీ అంటారేంటి?" అంతెత్తున లేచాడు నరసింహమూర్తి.

"అది క్యార్యర్... ఈ నెల్లో వాడకపోతే... లేప్స్ అవుతుందని..."

"అయితే అయ్యిందండీ, నన్నేం చెయ్యమంటారు? ఆస్టెరిటీ మెజర్స్ స్ట్రిక్ట్‌గా పాటించమంటూ హెడ్డాఫీసునుంచి మొత్తుకున్నారు" గయ్యి మన్నాడు నరసింహమూర్తి.

"తిరపతిలో... మా వాడి పుట్టు వెంట్రుకలను మొక్కుకున్నాం సార్... ఈ ఒక్కసారికి..."

"అసలు కుదరదండీ. అంతగా మొక్కుబడులు తీర్చుకోవాలనుకుంటే స్వంత డబ్బుల్తో వెళ్ళండి... ఎల్టీసీ మాత్రం కుదర్దు. అన్నట్టు నా ఫ్లైట్ టిక్కెట్స్ ఏం చేశారు? ఎయిర్‌పోర్టుకు ఆఫీసుకారు బుక్ చేశారా లేదా?" అసహనంగా అడిగాడు నరసింహమూర్తి.

"టిక్కెట్స్ ఇందాకే వచ్చాయి సార్... కారు కూడా బుక్ చేశాను" అని నీరసంగా అంటూ టిక్కెట్స్ టేబుల్ మీద పెడుతున్న అప్పారావుకు... ఫాను గాలికి రెపరెప లాడుతూ కనిపించింది కాగితం...

మమ్మీస్ బర్త్‌డే ఆన్ ఎయిటీన్త్. అటెండ్ పాజిటివ్లీ" ఢిల్లీనుంచి పెళ్ళమ్మాయి పంపించిన టెలిగ్రామ్ అది! □

శేషాచలం మనసు చిముక్కుమంది. పెళ్లాల్ని పిలిచి పిల్లలకి అబద్ధాలు నేర్పించకమ్మా.

ఒకసారి ఆ ఊబిలో చిక్కుకుంటే భయటపడ్డం కష్టం.

'ప్రాణ మాన భంగమందు, బొంకవచ్చు నరుడు' అని ఏదో అటువంటి ప్రాణంమీది కొచ్చిన సమయంలో ఎవరికీ హాని చెయ్యని అబద్ధం ఒకటి చెబితే తప్పులేదుకానీ, ప్రతి చిన్న విషయానికి అబద్ధం చెప్పడం మొదలెడితే, అది అలవాటయిపోయి "నాన్నా పులి" కథలాగా నిజం చెప్పినా ఎవరూ నమ్మరు. అప్పుడు అనర్థాలు జరిగిపోతాయి.

'అందమైన అబద్ధంతో తాత్కాలికమైన తియ్యని ప్రపంచాన్ని చూడ్డం కన్నా, కఠోరమైనదైనా నిజాన్ని చెప్పి

'అందమైన అబద్ధంతో తాత్కాలికమైన తియ్యని ప్రపంచాన్ని చూడ్డం కన్నా, కఠోరమైనదైనా నిజాన్ని చెప్పి ఒప్పించి, మెప్పించి జీవన మార్గాన్ని బోధించడం ధర్మం' అన్నారు ప్రాధేయపడుతూ. □

## భారీ ఫైట్

తమిళ రెబల్‌స్టార్ విజయ్‌కాంత్ హీరోగా ఇప్పుడు 'చక్కెర దేవన్' అనే సినిమా తయారవుతోంది.

విజయకాంత్ నటించిన చిత్రాలంటే భారీగానే వుంటాయి. వందెకరాల చెరకుతోటకు యజమానిగా నటిస్తున్నందున యీ సినిమాకి 'చక్కెర దేవన్' అనే పేరు పెట్టారట.

ఈ సినిమాలోని ఓ ఫైట్ చిత్రీకరణకు 3 హెలికాప్టర్లు వుపయోగిస్తున్నారు. ఈ ఫైట్‌లో దాదాపు వెయ్యి ఎడ్లబండ్లు వుంటాయిట.



..జె. భారతి